₹30

జూన్ - 2020

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD



94

ISSN NO
2581-3188



- చరిత్రకెక్కిన హైదరాబాద్ మెడికల్ స్కూల్
- కరోనాపై ఘంటా చక్రపాణి ఇంటర్వ్యూ
- బాలబంధు ఇల్లందుల సరస్వతీ దేవి
- మునులగుట్ట - రెండు శాసనాలు



ISSN 2581-3188

విషయసూచిక


# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 8  సంచిక : 10  పేజీలు : 68

జూన్ - 2020



సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**
**జాగాష్ టిటి**

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

ఫొటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

ఆవరణిక
**మెక్సికో**

చిత్రాలు
**కూరెళ్ల శ్రీనివాస్**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
అజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288 Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com



**కృతజ్ఞతలు**

దక్కన్ ల్యాండ్ మాసపత్రిక సాహిత్యం విభాగంలో సలహాలు, సూచనలు అందించిన డా।। ఎస్. రఘుకు మా కృతజ్ఞతలు.


# లోపలి పేజీల్లో...




వరవాల భీమయ్య ................ డా।। రంగి కమల ........ 6
జీవ వైవిధ్య పరిరక్షణ జీవిత విధానం కావాలి!... (ఎడిటోరియల్) - ఎం. వేదకుమార్ ........ 7
చరిత్రకెక్కిన హైదరాబాద్ మెడికల్ స్కూల్ ................ సంగిశెట్టి శ్రీనివాస్ ........ 9
మాణిక్య మహాప్రభువు 'మహబూబ్ అలీ పాషా' ................ పరవస్తు లోకేశ్వర్ ........ 13
ప్రజా వాగ్గేయ సాహిత్యం ................ డా।। ఆర్. సీతారామారావు ........ 15
ముసులగుట్ట - రెండు శాసనాలు ................ శ్రీ రామోజు హరగోపాల్ ........ 19
మరో తిరుమల.. తిరుమలనాథ కొండ ................ ద్యావనపల్లి సత్యనారాయణ ........ 21
వ్యాధి - వ్యాప్తి.. నాడు, నేడు ................ నాగసూరి వేణుగోపాల్/ కె. శైలజ ........ 24
'చావు' ఆకలితోనో లేక కరోనాతోనో ................ ఆర్.వెంకటరెడ్డి ........ 26
ప్రకృతి మానవ ధాష్టీకాన్ని భరించలేకపోతుంది ................ డా।। కె. బాబురావు (ఇంటర్వ్యూ) ........ 29
కరోనా ప్రాణి కాదు ప్రాణం తీసే ప్రోటీన్ ................ డిఎంఆర్ ........ 32
భవిష్యత్‌లో కంప్యూటర్‌లేని స్కూల్ ఉండదు! ................ డా।। ఘంటా చక్రపాణి (ఇంటర్వ్యూ) ........ 33
మానవుడు ప్రకృతితో సహజీవనం చేయాలి ................ వి. ప్రకాశ్ (ఇంటర్వ్యూ) ........ 39
పాకీ వృత్తి పవిత్రమైతే ఇతర కులాలెందుకులేవు? ................ జూపాక సుభద్ర ........ 42
జీవ వైవిధ్యానికి విఘాతం - విశ్వమహమ్మారికి ఊతమే ................ డా।। బుర్ర మధుసూదన్‌రెడ్డి ........ 43
సర్ గంగారామ్ - సాదత్ హసన్ మంటో ................ మంగారి రాజేందర్ ........ 45
బంజారా తీజ్ పాటల్లో బంధుత్వ మాధుర్యం ................ అజ్మీర శైలజ ........ 47
'బాలబంధు' ఇల్లందుల సరస్వతీ దేవి ................ డా।। పత్తిపాక మోహన్ ........ 49
లాక్‌డౌన్‌లో బాలలకు వరం బాలచెలిమి గ్రంథాలయం ................ కట్టా ప్రభాకర్ ........ 53
రైతుస్థాయిలో తక్కువ ఖర్చుతో చీడపీడల నివారణ ................ వి. శ్రీరమ్య ........ 55
తెలుగు భాషాభివృద్ధి - సమస్యలు - పరిష్కారాలు ................ డా।। రాపోలు శ్రీనివాస్ ........ 57
చదేరా అన్నిటికి మూలం.. ................ అంపశయ్య నవీన్ ........ 61
పుస్తక పరిచయం ................ దక్కన్ న్యూస్ ........ 66



'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను ప్రజాస్వామిక అభిప్రాయ వేదికగా, ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక సాహిత్య విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, సమస్యలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# ప్రజా వాగ్గేయ సాహిత్యం - ప్రజా వాగ్గేయ కారులు - నేపథ్యం

తెలుగు సాహిత్యంలో ప్రజా కవులు, ప్రజా కళలు, ప్రజా సాహిత్యం లాంటి మాటలు విరివిగానే వాడుకలో ఉన్నాయి. అయితే ప్రజా వాగ్గేయ సాహిత్యం అనే పదం గత రెండు మూడు దశాబ్దాలుగానే ప్రయోగంలో ఉంటూ వస్తున్నది. ఒక అర్థంలో ప్రజావాగ్గేయ సాహిత్యం అనే మాట కొత్తది. సాహిత్యంలో వాగ్గేయ సాహిత్యానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. అదొక ప్రత్యేక శాఖ. అసలు ప్రజా వాగ్గేయ సాహిత్యం అంటే ఏమిటనే సందేహం వస్తుంది. వాగ్గేయ సాహిత్యం, వాగ్గేయ కవిత్వం, వాగ్గేయ కారులు అనేవి అనేక సాహిత్య సందర్భాలలో బహుళ ప్రచారంలో ఉన్నాయి. మరి అట్లాంటి అప్పుడు ప్రజా వాగ్గేయ సాహిత్యం అని ప్రత్యేకంగా వ్యవహరించ వలసిన అవసరం ఏముంది. అనే ప్రశ్నకూడా వస్తుంది. మరీ ఇటీవలి కాలంలోనే భిన్న సందర్భాలలో ప్రజా వాగ్గేయ కారులు, ప్రజా వాగ్గేయ సాహిత్యం అనే మాటలు వినపడుతున్నాయి. ప్రయోగంలో కూడా ఉన్నాయి.



ప్రజా వాగ్గేయ సాహిత్యం అంటే ప్రజల కొరకు వాగ్గేయ కారులు సృష్టించిన సాహిత్యం అని ఒక అర్థం చెప్పుకోవచ్చు. ప్రజల కొరకు సృష్టించిన సాహిత్యం అని ఒక అర్థం చెప్పుకోవచ్చు. ప్రజల కొరకు సృష్టించిన సాహిత్యాన్ని ప్రజా సాహిత్యం అని వ్యవహరిస్తూ ఉండగా 'వాగ్గేయ' అనే విశేషప్రయోగం ఎందుకు అనే సందేహం కూడా కలుగుతుంది. పదకర్తలుగా, పదకవితా పితామహులుగా సంకీర్తనా చార్యులుగా, వాగ్గేయ కారులుగా అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసులు సృష్టించిన సాహిత్యం వాగ్గేయ సాహిత్యం, వాగ్గేయ కవిత్వం, ప్రసిద్ధమైనది. సాహిత్యం సంగీతాత్మను కూడా తనలో కలిగి ఉన్న సందర్భంలో గానాను కూలత సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 'వాగ్గేయం' అనేది ప్రయోగంలోకి వచ్చింది. 'ప్రజా వాగ్గేయ సాహిత్యం' కూడా ఇటువంటి గాన యోగ్యతా గుణాన్ని కలిగి ఉన్నందువల్ల, ప్రజలు కొరకు ఉద్దేశించింది కావటం వల్ల హితవుతో కూడిన భావాలను కలిగి ఉండటం మొదలైన కారణాల రీత్యా 'ప్రజా వాగ్గేయ సాహిత్యం' అనే మాటను సార్థకంగా వాడుతున్నారు. దీనిలో 'సాహిత్యం' అనే పదం విస్తృతిని తెలియ జేస్తుంది. వాగ్గేయం, వాగ్గేయ కవిత అనేది వాడుకలో ఉన్నప్పటికీ, ఒక ప్రత్యేక శాఖగా ఈ సాహిత్యాన్ని అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. కనుక 'ప్రజా వాగ్గేయ సాహిత్యం'గా వ్యవహరించడం సముచితమని భావించి వాడటం జరిగింది. 'వాగ్గేయం' వాగ్గేయ కవిత్వం' అని వ్యహరించినప్పుడు కంటే వాగ్గేయ సాహిత్యం అన్నప్పుడు కలిగే నిండుదనం, ఇచ్చే అర్థ స్ఫూర్తి. ఏర్పడే గౌరవం గమనించ దగింది. వాగ్గేయ సాహిత్యం ఎన్నో విధాలుగా విశిష్టమైనదని పండిత పరిశోధకులు నిరూపించి ఉన్నారు. అదే విధంగా ప్రజా వాగ్గేయ సాహిత్యం కూడా ఎంతో వైశిష్ట్యాన్ని కలిగి ఉందని చెప్పవచ్చు. అయితే ఈ తరహా గేయ కవిత్వాన్ని గురించి విపుల పరిశోధనలు జరిగినా గేయ లక్షణాల మీద, వాటి నిరూపణ మీద ఛందస్సులు, గతి వైవిధ్యాల మీద జరిగినవే అధిక భాగం ఉన్నాయి. డా॥ జి. చెన్నకేశవరెడ్డిగారి ఆధునికాంధ్ర గేయ కవిత్వం ఈ కోవకు చెందుతుంది. డా॥ ఎస్వీ సత్యనారాయణ గారి తెలుగులో ఉద్యమ గేయాలు పరిశోధన వివిధ ఉద్యమాలు నేపథ్యంలో వెలువడిన పరిశోధన. దీనిలో జాతీయోద్యమం మొదలుకొని అభ్యుదయ, విప్లవ ఉద్యమాలకు వరకు వెలువడిన గేయాల గురించి పరిశోధన సాగింది.

ఆయా పరిశోధనల దృష్టి కోణం వేరు కావడంతో పరిశోధకులు గేయం, గీతం, పాట, గేయరూపం తదితరమైన వాటి గురించి రూపపరమైన భేదాలను చర్చించారు. పరిశోధన అవసరాలను బట్టి వస్తు, ఛందస్సులను పరిశీలించారు. ఉద్యమ సందర్భాలలో వెలువరింపబడిన గీతాలను లేదా గేయాలను వివిధ దశలుగా విభజించి పరిశీలించారు. తెలుగులో గేయ కవిత్వం మీద సాగించిన పరిశోధకులు ఎవరూ ప్రజా వాగ్గేయ సాహిత్యం అని పిలవలేదు. ఆ కోణంలో పరిశోధించనూ లేదు. అభ్యుదయ గేయాలు లేదా అభ్యుదయ ఉద్యమ గీతాలు అని వ్యవహరించారు. విప్లవోద్యమంకు సంబంధించిన గేయాలను లేదా పాటలను విప్లవోద్యమం - పాట అనే దృష్టితో చూశారు. తెలుగు సాహిత్యంలో గేయం ప్రముఖ స్థానాన్ని కలిగి ఉంది. సాధారణంగా పద్యరూపం తరువాత గేయం, ఆ తదుపరి పాట, ఉద్యమ గీతం లాంటి పేర్లతో గేయ పరిణామ క్రమాన్ని అనుశీలించడం జరిగింది.

అయితే ఏ ప్రక్రియ లేదా కవితా రూపమైన సరే కాలనుగతిలో పరిణామం పొందుతూ ఉంటుంది. సాహిత్య, సామాజిక పరిణామ

క్రమాన్ని అనుసరించి కొన్ని మార్పులు అనివార్యంగా వివిధ ప్రక్రియలు, కవిత రూపాలు మారుతూ ఉంటాయి. వివిధ సాహిత్య ప్రక్రియలకు పేర్లు ఏర్పడటం అనేది రూపపరమైన, దృక్పథగతమైన విశిష్టతలను బట్టి జరుగుతుంది. భావ కవిత్వం ప్రబలంగా ఉన్నప్పుడు వాటిని భావ గీతాలుగా పిలిచారు లేదా కాల్పనిక గేయాలు అని వ్యవహరించారు. జాతీయోద్యమం నడిచిన కాలంలో ఖండ కావ్యాలు ఎన్ని వచ్చాయో దేశభక్తిని రగుల్కొలిపే గేయాలు వచ్చాయి. అభ్యుదయ కవిత్వోద్యమం ప్రచలితంగా ఉన్న కాలంలో అభ్యుదయ గీతాలు, అభ్యుదయ గేయాలు, అభ్యుదయోద్యమ గీతాలు అని 'అభ్యుదయం' అనే మాటను దృక్పథాన్ని, తత్ప్రాధాన్యాన్ని సూచించటం కోసం వాడారు. ఇక విప్లవోద్యమ కాలంలోనూ విప్లవ గీతాలు, విప్లవ గేయాలు విప్లవోద్యమ పాటలు అంటూ వ్యవహరించబడటం జరిగింది. విప్లవసాహిత్య ఉద్యమ ఉధృతి కొంత వెనకపట్టు పట్టిన తరువాత కూడా ఆయా ఉద్యమాల ప్రభావం కొనసాగింది. వామపక్ష భావాల చేత ప్రేరితులైన కవులు రాసిన సాహిత్యాన్ని కొంత సడలింపు నిచ్చి ఒక తటస్థ పదంగా, విస్తృతార్థంలో ప్రజా వాగ్గేయ సాహిత్యం, ప్రజా వాగ్గేయ కవిత్వం లాంటి పదాలతో సూచించటం జరిగింది. ఈ దృష్టితోనే ఈ తరహా సాహిత్యాన్ని ప్రజా వాగ్గేయ సాహిత్యంగా స్థిరపరచటం కోసం, ఇదొక ప్రత్యేక శాఖగా, ప్రక్రియగా పరివృద్ధి పొంది ఉండటం వల్ల వర్తమాన, భవిష్యత్ సాహిత్య పరిశోధనల అవసరాల ప్రాతిపదికగా ప్రజా వాగ్గేయ సాహిత్యంగా పరిగణించడం జరుగుతున్నది.

ఏ ప్రక్రియ లేదా కవితా రూపమైన సరే కాలమగతిలో పరిణామం పొందుతూ ఉంటుంది. సాహిత్య, సామాజిక పరిణామ క్రమాన్ని అనుసరించి కొన్ని మార్పులు అనివార్యంగా వివిధ ప్రక్రియలు, కవిత రూపాలు మారుతూ ఉంటాయి. వివిధ సాహిత్య ప్రక్రియలకు పేర్లు ఏర్పడటం అనేది రూపపరమైన, దృక్పథగతమైన విశిష్టతలను బట్టి జరుగుతుంది. భావ కవిత్వం ప్రబలంగా ఉన్నప్పుడు వాటిని భావ గీతాలుగా పిలిచారు లేదా కాల్పనిక గేయాలు అని వ్యవహరించారు.

అభ్యుదయ, విప్లవ, బహుజన తదితర సామాజిక, రాజకీయ ఉద్యమాల నేపథ్యంలోంచి వచ్చిన కవులు రాసిన గేయాలను, వారు సృష్టించిన గేయ సాహిత్యాన్ని ప్రజా వాగ్గేయ సాహిత్యంగా చూడటం జరుగుతున్నది. ప్రజా వాగ్గేయ సాహిత్యం లేదా ప్రజా వాగ్గేయ కారులు రాసిన గీతం లేదా పాట లేదా గేయాల మొత్తాన్ని ఈ విధంగా పిలవడం జరుగుతున్నది. ఇటువంటి ప్రజా వాగ్గేయ సాహిత్యం యొక్క లక్షణాలను ఈ విధంగా క్రోడీకరించవచ్చు.

1. అభ్యుదయ, విప్లవ, ఇతర సామాజిక ఉద్యమాల నిబద్ధత ఈ తరహా సాహిత్యంలో ఉంటుంది.
2. వామ పక్ష ఉద్యమాల ప్రభావం కారణంగా విప్లవ దృక్పథం ఉంటుంది.
3. ఆయా సంఘాలలో సభ్యులు కానందువల్ల కొంత ఉదార లక్షణం ఉంటుంది.
4. స్థూలంగా ఇటువంటి సాహిత్యం ఏ ఒక్క అంశాన్ని లేదా దృక్పథానికి మాత్రమే కట్టుబడి ఉండదు.
5. ప్రజా సమస్యల మీద పూర్వ ఉద్యమాల అవగాహన వల్ల ఏర్పడిన దృష్టికోణం ప్రతిఫలిస్తూ ఉంటుంది.
6. ఉద్యమ నిబద్ధత కంటే గేయంలో ప్రజా సమస్యలను అధికంగా వివరించే లక్షణం ఉంటుంది.
7. పడికట్టు పదాలతో కూడిన రచనగా ఈ గేయం లేదా ఈ తరహా సాహిత్యం ఉండదు.
8. జాతీయ, అంతర్జాతీయ సంఘటనలకు గేయాత్మక స్పందన ఉంటుంది.
9. ఏ ఒక్క ప్రత్యేక ఉద్యమం తోటి మమేకం కాకుండా కలగలుపుతో కూడిన విస్తృత అవగాహనను ఎరుక పరచే లక్షణం ఉంటుంది.
10. సామ్రాజ్యవాద వ్యతిరేకతను ఈ తరహా సాహిత్యం ప్రదర్శిస్తుంది.
11. పెట్టుబడిదారీ విధానాలను లాభా పేక్ష మార్కెట్ శక్తుల వైఖరులను నిరసించడం, ప్రతిఘటించే లక్షణం ఉంటుంది.
12. అంతర్జాతీయ వైఖరిని, స్థానిక అనుభవాల ఆధారంగా ప్రతిబింబించటం ఉంటుంది.
13. అభివృద్ధి, ప్రగతి లాంటి మాటలను విశ్వాసంలోకి తీసుకొని లక్షణం, వీలయితే వాటి పట్ల నిరాకరణ గుణం ప్రతిబింబిస్తూ ఉంటుంది.
14. సకల ఆధిపత్యాలను తిరస్కరించే ధోరణి వ్యక్తమవుతూ ఉంటుంది.
15. స్థానిక సమస్యలను స్థానిక ప్రజలను సుడికారంల్లో స్థానికులకు ప్రభావితం పరచడం కోసం ఉద్దేశింపబడి ఉంటుది.
16. అన్నిటితో పాటుగా గానానుకూలతతో పాటు దీనిని ఒక నాటకీయతతో కూడిన ప్రదర్శనాత్మక స్వభావం గల కథనంతో కూడిన కవితా లక్షణాన్ని కలిగి ఉంటుంది.
17. వాగ్గేయ కారుడు తన కర్తృత్వంలో రూపొందిన గేయాన్ని తానే అభినయాత్మకంగా పాడి ప్రదర్శించ గల సౌలభ్యం ఉంటుంది.
18. భిన్న ఉద్దేశాలు, భిన్న దృక్పథాలను ఏక కాలంలో తనలో ఇముడ్చుకుని ఉంటుంది. సాహిత్య సౌందర్య వ్యక్తీకరణను కలిగి ఉంటూ అలంకారితలో నిండి ఉంటుంది.

ఇట్లాంటి భిన్న లక్షణాలను ఈ వాగ్గేయ సాహిత్యం కలిగి ఉంటుంది.

**వాగ్గేయకార లక్షణాలు :**

శార్ఙ్గ దేవుడు తన సంగీత రత్నాకరములో ప్రకీర్ణకాధ్యాయంలో ఉత్తమ వాగ్గేయ కార లక్షణాలను ఈ విధంగా పేర్కొన్నాడు.

1. వాఙ్మాతు రుచ్యతే గేయం ధాతురిత్యభిధీయతే
   వాచం గేయంచ కురుతే యః స వాగ్గేయ కారకః
   మాతు, ధాతు నిర్మాణములను రెండిటినీ చేయగలవాడు.
2. శబ్దాను శాసన జ్ఞాన మభిధాన ప్రవీణతా
   ఛన్దః ప్రభేద వేదిత్వ మలంకారేషు కౌశలమ్
   శబ్దాను శాసన జ్ఞానము, నైఘంటుక శబ్దపరిజ్ఞానమును ఛన్ద ప్రభేద వేదిత్వమును, అలంకార శాస్త్ర జ్ఞానమును కలిగి ఉంటాడు.
3. రసభావపరిజ్ఞానం, దేశ స్థితిషు చాతురీ